టేక్మాల్ పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ

టేక్మాల్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ

టేక్మాల్, జూలై 26, ప్రభాతవార్త: టేక్మాల్ పోలీస్‌స్టేషన్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని వారికి న్యాయం జరిగే విధంగా విచారణ చేపట్టాలని ఆదేశించారు. బాదితులు 100 నంబర్‌కు కాల్ చేస్తే వెంటనే స్పందిచాలన్నారు. ఇందులో అల్లాదుర్గం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రేణుక రెడ్డి, యస్ఐ మురళి సిబ్బంది ఉన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్

కొల్చారం, జూలై 26 ప్రభాతవార్త: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ కుమార్, కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రమేష్ నాయక్‌లు అన్నారు. శుక్రవారం కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ కుమార్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేశారు. అలాగే ఆరోగ్య కేంద్రంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ నవీన్‌కుమార్, డాక్టర్ రమేష్ నాయక్‌లు మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉన్నందున ప్రజలు ఈ వ్యాధుల నుండి ఎలా రక్షించుకోవాలి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బందిక తెలియజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో మదన్‌మోహన్, వైద్య సిబ్బంది సరిత, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

మొక్కలను అందిస్తున్న యూనియన్ బ్యాంక్ అధికారులు

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

సిద్దిపేట రూరల్, జూలై 26, ప్రభాతవార్త : మొక్కలు నాటడడం ఎంత ముఖ్యమో సంరక్షించడం అంతే ముఖ్యమని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దేశ వ్యాప్తంగా మొక్కలు నాటాలన్న లక్ష్యంతో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా పిలుపు మేరకు శుక్రవారం సిద్దిపేటలోని రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ శిక్షణ కేంద్రంలో యూనియన్ రీజినల్ మేనేజర్ ఈద వికాస్ దధ్యర్యంలో మున్సిపల్ కమిషనర్ కె. ప్రస్నరాణితో కలిసి 500పైగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నేడు నాటిన మొక్కలు భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. మున్సిపల్ కమిషనర్ కె.ప్రసన్నరాణి, యూనియన్ బ్యాంకు రీజినల్ మేనేజర్ ఈద వికాస్‌లు మాట్లాడుతూ వనమహోత్స కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగమై పచ్చదనం పెంపుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ ప్రాజెక్టులను పరిశీలించిన అధికారులు

ఇరిగేషన్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న చీఫ్ఇంజనర్ ధర్మ, ఎస్ఈ ఏసయ్య

జహీరాబాద్, జూలై 26, ప్రభాతవార్త: ఝరాసంగం మండలం ఏడాకులపల్లి,రాయికోడ్ మండలంలోని ఇందూర్‌లోని బొగ్గులంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, జహీరాబాద్ మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలోని నారింజ ప్రాజెక్టు, కోహీర మండలంలోని గొటిగార్‌పల్లి పెద్దవాగు ప్రాజెక్టులను శుక్రవారం ఇరిగేషన్ చీఫ్ ఇంజనర్ కె.ధర్మ, ఎస్ఈ ఏసయ్య సందర్శించారు. బాధ్యతలు చేపట్టాక మొదటిమారు నియోజకవర్గాన్ని సందర్శించిన అధికారులు పట్టణంలోని ఇరిగేషన్ కార్యాలయాన్ని సందర్శించి స్థానిక అధికారులను పలు విషయాలు అడగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ ప్రతిపాదనలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఏడుపాయల్లో నీటి ప్రమాదాలు జరగకుండా చర్యలు

-జిల్లా ఎస్పి ఉదయ్‌కుమార్

పోలీసులకు సూచనలు చేస్తున్న ఎస్పి ఉదయ్‌కుమార్

పాపన్నపేట, జూలై 26, ప్రభాతవార్త: ఏడుపాయల వనదుర్గ మాత ఆలయ పరిసరాల్లో మంజీరానదిలో ఇకనుంచి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామనని మెదక్ జిల్లా ఎస్పి ఉదయ్‌కుమార్ వెల్లడించారు. శుక్రవారం ఎస్పి ఉదయ్‌కుమార్ పాపన్నపేట పోలీసు ఠాణాను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడుపాయల అమ్మవారి దర్శనానికి వస్తున్న భక్తులు మంజీరా నదిలో సాన్నాలకు వెళ్లి ప్రమాదావ శాస్తు నదిలో పడి మృతి చెందుతున్నారని ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అంతకు ముందు పోలీసు ఠాణాలో ఏర్పాటుచేసిన అమరుల స్తూపం పరిసరాలను,రికార్డులను పరిశీలించి పోలీసుకలు ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు తగు జాగ్రత్తలు సూచించాలని పోలీసులకు ఆదేశించారు. పోలీసు ఠాణాకు వచ్చే ప్రజల పట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు. నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాల తగ్గే అవకాశాలు ఉన్నాయని, నేరస్థులను సునాయాసంగా పట్టుకునే వీలుంటుందని, అందుకు ప్రధాన కూడళ్లలో ప్రజల బాగ్యస్వామ్యంతో సిసి కెమెరాల ఏర్పాటుకు చొరవ తీసుకోవాలన్నారు. ఎస్పి వెంట రూరల్ సిఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ నరేష్ తదితరులు ఉన్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

-ఎంపిడిఓ యాదగిరి

జగదేవ్‌పూర్, జూలై 26 (ప్రభాతవార్త): స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని జగదేవ్‌పూర్ మండల అభివృద్ధి అధికారి యాదగిరి అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని తిమ్మాపూర్, అనంతసాగర్ గ్రామాల్లో నిర్వహించిన ఓడిఎఫ్ ప్లస్ గ్రామసభలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామం పారిశుద్ధ్య గ్రామంగా తీర్చిదిద్దాలని, గ్రామాల్లోని అధికారులకు ప్రజలు సహకరించాలని అన్నారు. ప్రజలు వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, బహిరంగ మలవిసర్జన చేయరాదని, దీనివల్ల ప్రజలకు అనేక రోగాలు వస్తాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని వినియోగించాలని సూచించారు. గ్రామంలో చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా ప్రతి రోజూ ఇంటింటికి వచ్చే చెత్త బండిలో తడిచెత్త, పొడిచెత్తను వేరుచేసి వేయాలన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్క ఇంటిలో ఇంకుడుగుంత ఉండాలని, ఇంకుడు గుంతలు లేనివారు దరఖాస్తు చేసుకొని ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలన్నారు. ఇంకుడు గుంతలవల్ల మురుగునీరు ఏర్పడకుండా, అపరిశుభ్ర వాతావరణం కలుగకుండా ఉంటుందని, అదేవిధంగా ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. ఫ్రైడే డ్రైడే రోజున ఇంటి పరిసరాలలో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, నిల్వ ఉన్న నీటిలో తోక పురుగులు ఏర్పడి దోమల ఉధృతి ఎక్కువ అవుతుందని, దోమల వల్ల మలేరియా వంటి విషజ్వరాలు ప్రబలుతాయని, ప్రజలందరూ నిల్వ ఉన్న నీటిని తొలగించాలన్నారు. తదనంతరం పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులు, సర్ఫ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు విక్రమ్, శైలేష్, అనంతసాగర్ మాజీ సర్పంచ్ దండు లావణ్య మల్లేశం, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

టేక్మాల్ సొసైటీ 'అవిశ్వాసం' ఉపసంహరణ

నాయకుల ప్లాన్ బెడిసికొట్టిందా.. ?

టేక్మాల్, జూలై 26, ప్రభాతవార్త: టేక్మాల్ ప్రాథమిక సహకార సంఘ చైర్మెన్, వైస్ చెర్మన్‌లపై పెట్టిన అవిశ్వాస తీర్మానం శుక్రవారం విరమించుకున్నారు. టేక్మాల్ ప్రాథమిక సహకార సంఘ చైర్మెన్, వైస్‌చెర్మన్‌లు పదవీ భాద్యతలు సక్రమంగా నిర్వహించడం లేదని జిల్లా కోఆపరేటీవ్ అధికారి కరుణకు మండల డైరెక్టర్లు ఆవిశ్వాసం తీర్మానం అందజేసిన విషయం తెల్సిందే. టేక్మాల్ మండలంలో సొసైటీలో 13 మంది డెరెక్టర్లు ఉండగా అందులో తంప్లూర్ డెరెక్టర్ అమృత్‌రావు మృతి చెందారు. వారిలో కాంగ్రెస్ బలం 8 మంది బిఆర్ఎస్ బలం 4 మంది ఉన్నారు. గురువారం పెట్టిన అవిశ్వాస పరీక్షలో 12 మంది డైరెక్టర్లలో 9 మంది డెరెక్టర్లు ఉండాలని, 8 మందే ఉన్నారని భావించిన అధికారి కరుణ అనివార్య కారణాల వల్ల ఈ సమావేశం శుక్రవారం నాటికి వాయిదా వేసారు. తిరిగి 26వ తేదీన 11 గంటలకు అవిశ్వాసం తీర్మానానికి కార్యాలయంలో పరీక్ష సమయాన్ని కేటాయించినప్పటికీ డైరెక్టర్లలో ఒక డైరెక్టర్ నర్సింహరెడ్డి అస్వస్థతకు గురి కావడంతో ఆవిశ్వాస విరమించుకుంటున్నట్లు రాతపూర్వకంగా రాసిన పత్రాన్ని డైరెక్టర్లు జిల్లా కోఆపరేటీవ్ అధికారి కరుణకు అందజేశారు. ఈ మేరకు ఈ విషయాన్ని సిఈఓ వేణుగోపాల్‌చే నోటీస్ బొర్డులో అతికించారు. బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరి పెత్తనం కోసం ఆ నాయకుల పాకులాట అనే శీర్షికతో వార్త కథనం ప్రచురించిన విషయం తెల్సిందే. ఓ నాయకుడు సొసైటీ పీఠంపై కన్నేసి అప్పట్లో ఆ పీఠం తనకు దక్కలేదన్న ఉద్దేశ్యంతోనే ఇదంతా చేస్తున్నదన్న ఆరోపణలు బలంగా వస్తున్నాయి. మంత్రి దామోదర్ రాజనర్సింహకు తెలియకుండానే సంఖ్యా బలం లేకపోయినా ఆ నాయకులు పనిగట్టుకొని అతి ఉత్సాహంతోనే ఆవిశ్వాస తీర్మానం పెట్టాలని కాంగ్రెస్ డైరెక్టర్లతో కలిసి ఒత్తిడి చేసి కావాలనే పెట్టించారని అనుకుంటున్నారు. ఆవిశ్వాస తీర్మానం విరమించుకోవడంతో మంత్రికి, పార్టీకి మరింత చేరువకావాలనే ఆ నాయకులు ప్లాన్ బెడిసి కొట్టిందని అనుకుంటున్నారు. ఆ పార్టీలో అడినట్లు ఈ పార్టీలో డ్రామాలు ఆడి పార్టీని గ్రూపులమయంగా అసమ్మతి రాజ్యంగా మారుంద్దమన్నా కుట్ర పూరితమైన ఆలోచనతోనే ఇదంతా కొనసాగుతుందని కార్యకర్తలు చెప్పకనే వాట్సప్ గ్రూపుల్లో చెప్పుకుంటున్నారు. అప్పట్లోటేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉండేది. పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకుగాను టేక్మాల్ మండలంలో ఇంటింటికి త్రిషమ్మ, మంత్రి దామోదర్ తిరిగి పార్టీకి పటిష్టత చేకుర్చిన కృషి ఫలితంగా మండలంలో 4 వేలకు పైగా మేజార్టీనిచ్చిందని కార్యకర్తలు గుర్తు చేశారు. అధిష్టానం అదేశాల మేరకు ఆయా పార్టీల నుండి కార్యకర్తలను కాంగ్రెస్‌పార్టీలో కలుపుకున్నాం పార్టీని బద్నాం చేసే ప్రయత్నాలు సహించబోమని కాంగ్రెస్ నాయకులు అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్ద సముద్రమని పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

సోసైటి కార్యాలయలంలో (ఇన్‌సెట్లో) నోటిస్ బొర్డులో పత్రాన్ని అంటిస్తున్న సీఈఓ

జాతీయ స్థాయి పుట్‌బాల్ పోటీలకు ఎంపికైనా క్రీడాకారులు

ఆటపై మనస్సు కేంద్రీకరిస్తే విజయం తధ్యం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

బాగా అడి తెలంగాణతోపాటు తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలని తెలంగాణ పుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఫాల్గుణ క్రీడాకారులకు సూచించారు. అగస్టు ఒకటినుంచి కర్ణాటకలో జరిగే జూనియర్ నేషనల్ బాలికల ఛాంపియన్ షిప్ కోసం తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన పుట్‌బాల్ క్రీడాకారులను ఎంపిక, శిక్షణా శిబిరం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గెలుపోటములు పక్కన బెట్టి అటను అస్వాదిస్తూ ఆడాలన్నారు. మనస్సును అటపై కేంద్రీకరిస్తే విజయం మీ సొంతం అవుతుందన్నారు. ఆరో గ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడంతోపాటు బయట అహారాన్ని, నీటికి దూరంగా ఉండాలన్నారు. పుట్‌బాల్ శిబిరంలో రాష్ట్ర వ్యాప్తంగా 74 మంది పుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొనగా రెండు విడతల్లో 22 మంది క్రీడాకారులను జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో ఆడేందుకు ఎంపిక చేశారు. ఎంపికైన పుట్ బాల్ క్రీడాకారులు అగస్టు 1 నుంచి కర్ణాటకలోని బేలాగంలో జరిగే జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటారు. కార్యక్రమంలో సిద్దిపేట స్పోర్ట్స్ కన్వీనర్ పాల సాయిరాం, సిద్దిపేట అసోసియేషన్ కార్యదర్శి కోచ్ అక్బర్‌నవాబ్, వినోద్, టి. పుట్‌బాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి కృష్ణమూర్తి, సిద్దిపేటపుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గణేష్, సభ్యులు సాజిద్, హరీష్ పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేసిన సిఐ

చౌటకూరు, జూలై 26, ప్రభాతవార్త: మండల పరిధిలోని తాడదన్‌పల్లి టోల్ ప్లాజా వద్ద శుక్రవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జోగిపేట సిఐ అనిల్‌కుమార్ మాట్లాడుతూ వాహనాలను దృవపత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్సులు, ఇన్సురెన్స్, పొల్యూషన్ పత్రాలను విధిగా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పుల్కల్ ఎస్ఐ పాటిల్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలను నడపవద్దని హితువు

తాడ్‌దన్‌పల్లి టోల్ ప్లజా వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

రాష్ట్ర బడ్జెట్‌లో గిరిజనులకు తీవ్ర అన్యాయం

గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్

హుస్నాబాద్, జూలై 26, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన బడ్జెట్‌లో గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమా సాహెబ్ మండిపడ్డారు.శుక్రవారం రోజున పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి వంద రోజుల్లో తమకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని ఇచ్చిన హామీలకు నిధులు కేటాయించకుండా గిరిజనులను మోసం చేసిందని విమర్శించారు.ఎన్నికల సమయంలో చేవెళ్ల డిక్లరేషన్ మ్యానిఫెస్టోలో గిరిజనులకు 15 రకాల హామీలు ఇచ్చిందని,ఇచ్చిన హామీల అమలుకు నిధులు ఎందుకు కేటాయించలేదో సమాదానం చెప్పాలని ప్రశ్నించారు.ఇచ్చిన హామీల అమలుకు నిధులు కేటాయిస్తారని చూసిన గిరిజనులకు గుండు సున్నా ఇచ్చి మోసం చేశారని విమర్శించారు.ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క తన బడ్జెట్ ప్రసంగంలో గిరిజనుల సంక్షేమానికి 17వేల 56కోట్లు కేటాయించామని గొప్పలు చెప్పడంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు.తమ సంక్షేమానికి ప్రగతి పద్దులో వాస్తవ కేటాయింపు 14వేల 457 కోట్లు మాత్రమేనని తెలిపారు.సబ్‌ప్లాన్ నిధుల్లో ఇతర శాఖల్లో కేటాయించిన నిధులను అంకెల గారడితో గిరిజన సంక్షేమానికి ఇచ్చామని గొప్పలు చెప్పడం సబబు కాదన్నారు.మొత్తం రాష్రన బడ్జెట్‌లో గిరిజనులకు 22వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా 17వేల 56కోట్లు మాత్రమే కేటాయించడం రాజ్యాంగ ఉల్లంగనకు పాల్పడడమే అన్నారు.

దళితుల జనాభా ప్రకారం రాష్ట్ర బడ్జెట్‌లో నిధులేవి...!?

దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్రంలోని దళిత జనాభా ప్రకారం రాష్ట్ర బడ్జెట్‌లో 18శాతం నిధులు రూ 52వేల 409కోట్లు కేటాయించాల్సిన ప్రభుత్వం కేవలం 33వేల 124 వేల కోట్లు మాత్రమే విబుదల చేయడం పట్ల దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తప్పుపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సి,ఎస్టిలకు ప్రత్యేక అభివృద్ధి నిధి కేటాయింపుల చట్టం ప్రకారం ఎస్సిలకు 18శాతం నిధులు కేటాయించకుండా చట్టాన్ని ప్రభుత్వం ఉల్లంగించిందని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో ఇచ్చిన అంద్కర్ అభయహస్తం పధకం గురించి ఆర్థిక మంత్రి బడ్జెట్ ఉపన్యాసంలో ప్రస్థావించలేదన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా బడ్జెట్‌ను సవరించి మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు దళితులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు ప్రభుత్వం తరుపున సంవత్సరానికి 12వేల ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

నీటి సరఫరాలో ఇబ్బందులు తొలగించండి

-మిషన్ భగీరథ ఎస్ఈ, మున్సిపల్ కమిషనర్లకు వినతి

సంగారెడ్డిటౌన్ జూలై 26, ప్రభాతవార్త: సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలతో పాటు పోతిరెడ్డిపల్లి 11, 12వ వార్డులలో నీటి సమస్య తాండవిస్తోందని ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో మిషన్ భగీరథ ఎస్కి, మున్సిపల్ కమిషనర్‌లకు శుక్రవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ పట్టణంలోని పలు కాలనీల్లో కొన్నిరోజులుగా తాగునీరు సరపరా కావడం లేదని విచారం వ్యక్తం చేశారు. పట్టణంలోని ప్రజలు తాగునీటి కొరకు తహతహలాడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహ కార్యదర్శి పాండురంగం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్, జూలై 26 (ప్రభాతవార్త): పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మంచి బడ్జెట్‌కు రూపకల్పన చేసిందని, గతంలో ఏ ప్రభుత్వం చేయనివిధంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందన్నారు. రైతుల సంక్షేమం కోసం, సంక్షేమ పథకాల కోసం సుమారు రూ.లక్షా 10వేల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందన్నారు. పేదల కోసం ఆరోగ్యశ్రీని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతూ, వైద్య విద్యార్థులకు బడ్జెట్‌లో ప్రాధాన్యత కల్పించారన్నారు. వారితోపాటు ఎస్సి, ఎస్టీ, అణగారిన వర్గాలు ఆర్థికంగా ఎదగడం కోసం బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్లు వారు పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్‌రెడ్డిదే అన్నారు. ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సరైందికాదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నట్లు తెలిపారు.



మాట్లాడుతున్న తూంకుంట నర్సారెడ్డి

మంచి బడ్జెట్ ప్రవేశపెట్టడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలకు అభినందనలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భూంరెడ్డి మాట్లాడుతూ బడ్జెట్ ప్రవేశపెట్టడంతో ప్రజలకు సంతోషం కలిగిందని, కానీ ప్రతిపక్షాలకు బాధ కలిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఒక డ్రామా పార్టీ అని, బిఆర్ఎస్‌ను ప్రజలు ఎవరూ నమ్మడంలేదన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి బడ్జెట్‌కు రూపాయి కేటాయించకపోవడం బాధాకరమన్నారు. బడ్జెట్ రూపకల్పనతో రాష్ట్రంలో రైతులు, ప్రజలు సంతోషంగా ఉన్నారని, తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌ను ఆశాజనకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, సీనియర్ నాయకులు నిమ్మ రంగారెడ్డి, సర్దార్‌ఖాన్, సమీర్, వాహెద్, జహీర్, యాదగిరి, శ్రావణ్‌కుమార్, గుండు లక్ష్మణ్, కప్ప భాస్కర్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, సత్యం, శివులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ మను చౌదరి

రైతులు లాభదాయకమైన పంటలు సాగుచేయాలి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

రైతులు లాభదాయకమైన పంటలు సాగు చేయాలని కలెక్టర్ మను చౌదరి అన్నారు.శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో ఆయిల్ ఫెడ్, వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా ఉద్యానవన అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 11373 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగవుతుందని, 2024, 25 సంవత్సరానికి 4వేల ఎకరాలు లక్ష్యంగా పెట్టుకుని ఈ సంవత్సరం 2816 ఎకరాలలో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అయి 268ఎకరాల్లో మొక్కలు పెట్టడం జరిగిందన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌ఫాం సాగు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని జిల్లాకు ఇచ్చిన నాలుగు వేల ఎకరాల లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈఫామ్ కర్మాగారం వచ్చే మార్చిలోపు పూర్తవుతుందన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు రైతుల ఇండ్లకు వెళ్తు ఆయిల్‌ఫాం లాభాలు, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ గురించి వివరించాలన్నారు. పంట సాగులో రైతుల ఎంపిక,డిడిల కలెక్షన్లు,మార్కింగ్‌డ్రెస్ ఫిట్టింగ్, మొక్కల పెంపకం ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. అన్ని మండలాలలో వెనుక బడిన క్లస్టర్లు రోజు వారిగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. అధికారులు అంతా కలసి ప్రభుత్వ లక్ష్యాన్ని 100 శాతం పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మహేష్,ఉద్యానవనశాఖ అధికారి సువర్ణ,అయిల్ ఫెడ్ కన్సల్‌టెన్సి అధికారి రాజశేఖర్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరుగా భూపాల్‌రెడ్డి

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

కలెక్టర్ మను చౌదరకి పుష్పగుచ్చం అందిస్తున్న డివైఈఐఈ భూపాల్‌రెడ్డి

సిద్దిపేట జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు(డివైఈఐఈ)గా భూపాల్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన భూపాల్‌రెడ్డి జిల్లా కలెక్టర్ మను చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా పౌరసంబందాల అధికారి రవికుమార్,అసిస్టెంట్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ తీరుపనాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

పేద విద్యార్థికి కలెక్టర్ చేయూత

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం నకిర

ఎన్‌డిపి నాల నిర్మాణ పనులను పరిశీలించిన మేయర్

పనులను పరిశీలిస్తున్న మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డి

నిజాంపేట్, జూలై 26, ప్రభాతవార్త

కార్పొరేషన్ పరిధిలోని పలు ఎస్ఎన్‌డిపి నాలా నిర్మాణాల వ్యవస్థ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థలను ప్రజా ప్రతినిధులతో కలిసి శుక్రవారం మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేషన్ అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తానని, వర్షాకాలం దృష్ట్యా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. 90కోట్ల వ్యయంతో చేపట్టిన ఎస్ఎన్‌డిపి నాలా నిర్మాణ పనులు 95శాతం పూర్తి అయ్యాయని, ఒకప్పుడు వర్షపడితే పరిస్థితులు ఎలా ఉండేవో, ప్రస్తుతం ఆ పరిస్థితులు లేవని, వర్షపు నీరు ఎక్కడా కూడా నిలువ ఉండకుండా నాలా వ్యవస్థ ద్వారా నీళ్లు వెళుతున్నాయని, మిగిలిన పనులు కూడా త్వరలో పూర్తి కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు ఆగంపాండు ముదిరాజ్, సురేష్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరి, తలారి సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి జిల్లా కార్యదర్శిగా కేశవ యాదవ్

పేట్ బషీరాబాద్, జూలై 26, ప్రభాతవార్త

బిజెపి మేడ్చల్ జిల్లా కార్యదర్శిగా ప్రముఖ న్యాయవాది కేశవ్ యాదవ్‌కి శుక్రవారం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేశవ యాదవ్ మాట్లాడుతూ బిజేపీలో అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకి ప్రాధన్యత ఉంటుందని, కష్టపడి పనిచేసే ఏ కార్యకర్తకైనా ఉన్నతస్థాయికి వెళ్లొచ్చునని, నాలాంటి సాధారణ కార్యకర్తని జిల్లా కార్యదర్శిగా నియమించడం పట్ల ఆనందంగా ఉందన్నారు. చిన్నతనం నుంచి జాతీయ భావజాలాలు కలిగి, రాష్ట్రీయ స్వయం సేవక్ నుంచి క్రమశిక్షణను ఏబీవీపీ నుంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడం జరిగిందన్నారు. గ్రామ స్థాయి నుంచి మామూలు కార్యకర్తగా గ్రామ అధ్యక్షునిగా బీజేపీ యువమోర్చా డివిజన్ అధ్యక్షునిగా అసెంబ్లీ కన్వీనర్‌గా రాష్ట్ర లీగల్ కన్వీనర్‌గా అంచలంచలుగా ఈ స్థాయికి చేరుకోవడానికి పార్టీ తనకు అందించిన అవకాశాలను సద్వినియోగంపరుచుకోవడం జరిగిందన్నారు. నాకు ఈ బాధ్యత రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బక్క శంకర్‌రెడ్డి, చెంది శ్రీనివాస్, పత్తి రఘుపతి, డివిజన్ అధ్యక్షులు పులి బలరాం, పత్తి సతీష్, సాయినాథ్ నేత, పరుష వేణు, దుర్యోధన రావు పాల్గొన్నారు.

గ్రామదేవత బొడ్రాయి నాభిశిల పునఃప్రతిష్ట మహోత్సవం

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భరత్‌రెడ్డి

జగద్గిరిగుట్ట, జూలై 26, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో మైసమ్మ నగర్‌లో శ్రీశ్రీశ్రీ గ్రామ దేవల బొడ్రాయి నాభిశిల పునఃప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేందర్, సురేష్‌రెడ్డి, పరుశురామ్, సతీష్, సాయి నాథ్‌నేత, దుర్గయ్య, ప్రతాప్, సాయిలు, నాగదీప్‌గౌడ్, మహేష్, శ్రవణ్, శివ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్

సైఫాబాద్, జులై 26 ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు లేవని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. గత పది సంవత్సరాల నుంచి నిరాశతో ఉన్న ప్రజలకు ఎన్నో ఆశలు పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు నిరాశ మిగిల్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏ వర్గానికి సరైన న్యాయం జరగలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిరుద్యోగులకు, మహిళలకు అసంఘటిత కార్మికులకు, కుల వృత్తిదారులకు తదితర వర్గాలకు తగిన కేటాయింపులు లేవని, ముఖ్యంగా యూత్ డిక్లరేషన్, రెండు లక్షల ఉద్యోగాల కల్పన, నాలుగు వేల రూపాయల నిరుద్యోగ భృతి ప్రస్తావన లేదని, 1000 కోట్ల నిధులతో రూరల్ యూత్ ఫైనాన్స్ కార్పోరేషన్, మహిళల ఆర్థికాభివృద్ధి, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు కోసం నిధుల కేటాయింపులపై స్పష్టత లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలుతోపాటు విద్య, వైద్యం కోసం బడ్జెట్‌లో మరింతగా నిధులు కేటాయించాలని సుధాకర్ డిమాండ్ చేశారు.

లాలాపేట్‌లో వైభవంగా బొడ్రాయి వేడుకలు

బొడ్రాయికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు, కమిటీ ప్రతినిధులు

తార్నాక, జులై 26 ప్రభాతవార్త:

లాలాపేట్‌లో శీతలాదేవి బొడ్రాయి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు కొనసాగే ఈ ఉత్సవాల్లో మొదటి రోజు బొడ్రాయి అమ్మవారి జలాభిషేకంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని బొడ్రాయికి జలాభిశేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్ రావు పాల్గొని అమ్మవారికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రత్యేక పూజలతో పాటు బైండ్ల వారి ఆధ్వర్యంలో చంద్రపటం, బలిహారం, దిష్టికంబం, హారతి వంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి ఉత్సవ కమిటీ నాయకులు సాల్వేరు వంజరి ముత్తయ్య, మురళీ యాదవ్, సిహెచ్.సునిల్ ముదిరాజ్, అనిల్ గౌడ్, రవి, రమేష్ గౌడ్, దాసరి మోహన్, మల్లికార్జున్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

మూత్ర విసర్జన చేస్తున్న వ్యక్తిపై దాడి...సెల్‌ఫోన్‌తో పరారీ

బేగంపేట జులై 26,ప్రభాతవార్త :

మూత్ర విసర్జన చేస్తున్న వ్యక్తిపై ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడి అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్,నగదు తీసుకుని పారిపోయిన సంఘటనపై బేగంపేట పోలీ స్‌స్టేషన్ లో కేసు నమోదైంది.పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.రసూల్‌పురా ఇందిరమ్మ నగర్‌కు చెందిన అర్వింద్ పాశ్వాన్ ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తుంటాడు.ప్రతి రోజు లాగానే తన పనులు ము గించుకుని సుచిత్ర వద్ద బస్సు ఎక్కి రాత్రి గం 10.45 నిలకు ప్యా రడైజ్ సమీపంలోని ప్లాజా వద్ద బస్సు దిగాడు.ప్లాజా జంక్షన్ సమీ పంలో మూత్ర విసర్జన చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు అతని వద్దకు వచ్చి అటకాయించారు. అకారణంగా దాడిచేసి ముఖంపై కర్రలతో తీవ్రంగా కొట్టారు.ఈ సమయంలో అతని వద్ద ఉన్న సెల్ ఫోన్, వెయ్యిరూపాయల నగదు, ఏటీఎం కార్డు,బస్సు పాసులను తీసు కుని అక్క డి నుంచి వెళ్లిపోయారు.ఈ మేరకు బాధితుడు బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బోనాలకు సిద్ధమవుతున్న శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి దేవస్థానం

బేగంపేట జులై 26,ప్రభాతవార్త

ఆషాడ మాస బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు బేగంపేట శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి అమ్మ వారి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబు అవుతుంది. సుమారు 106 సంవత్సరాల కిందట స్థానికంగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో స్థానికంగా శ్రీ కట్టమైసమ్మ మహాలక్ష్మి అమ్మ వారు స్వయంభువుగా వెలిసినట్లు ప్రతీతి.గతంలో స్థానికంగా ఉన్న కాలువ ఉప్పొంగి చుట్టు పక్కల ఇళ్లను ముంచెత్తడంతో స్థానికులు అమ్మ వారిని భక్తితో ప్రార్థించడంతో నాలా ఉధృతి తగ్గుముఖం పట్టినట్లు కథనం.అప్పట్లో నిర్మించిన ఆలయం అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ వచ్చింది.ఇక్కడి అమ్మ వారి విగ్రహాన్ని శ్రీ చక్రంతో ప్రతిష్టించారు.ఆ తరువాత ఆలయ ఛైర్మన్ ఆధ్వర్యంలో దేవస్థాన ప్రాంగణంలో మాతంగేశ్వరి ఆలయం,అష్టలక్ష్మి మండపం, నాగదేవత విగ్రహ ప్రతిష్ట ,నవదుర్గ మండపం వంటి నిర్మాణాలు జరిగాయి.ప్రస్తుతం దేవదాయ ధర్మాదాయశాఖ ఆధీనంలో ఉన్న ఈ ఆలయం లో దేవీనవరాత్రులతో పాటు బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుంటారు. చుట్టు పక్కల ప్రాంతాల భక్తులతో పాటు సికింద్రాబాద్,కంటోన్మెంట్ ,ప్రాంతాల నుంచి ఎక్కువగా భక్తులు అమ్మ వారిని దర్శించుకుంటున్నారు.

పూర్తయిన ఏర్పాట్లు

శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి ఆలయంలో బోనాలకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ చెక్కల సుభాష్ ముదిరాజ్,ఈ ఓ వంగా అంబుజాలు తెలిపారు.28న ఆదివారం ఉదయం గం 6లనుంచి రాత్రి గం 10ల వరకు సర్వజన దర్శనం,బోనాల సమర్పణ,అమ్మ వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.ఇప్పటికే ఆలయంలో రంగు రంగుల పూలతో, వివిధ రకాలైన విద్యుద్దీపాలతో సుందరంగా ముస్తాబు చేసారు.

మహాకాళీ జాతర విజయవంతం : ఈఓ మనోహర్‌రెడ్డి

మహాకాళీ ఆలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఈ ఓ,ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్‌లు

బేగంపేట జులై 26,ప్రభాతవార్త

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆషాడబోనాల జాతరను విజయ వంతంగా నిర్వహించడంలో సహకరించిన అన్ని ముఖ్యశాఖల అధికారులకు మహాకాళీ ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్‌రెడ్డి,ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ సురిటి కామేష్‌లు తెలియజేసారు.శుక్రవారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ ఏడాది జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరిగిందన్నారు.ఈ ఏడాది సుమారు 20లక్షల మంది భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారని అన్నారు.30 నిమిషాల వ్యవధిలోనే భక్తులకు అమ్మ వారి దర్శనం అయిందని అన్నారు.బోనాలు,విఐపి పాసులు ఇలా విడి విడిగా మొత్తం 6క్యూలైన్లు ఏర్పాటు చేసి భక్తులకు వేగంగా దర్శనం చేసుకునే ఏర్పాట్లు చేసామన్నారు.అలాగే శివసత్తులకు ప్రత్యేక సమయం కేటాయించామన్నారు.రంగం కార్యక్రమం,అంబారీ ఊరేగింపు కార్యక్రమాలు కూడా ప్రశాంతంగా జరిగాయన్నారు.రంగంలో అమ్మ వారు కోరిన ట్లు శ్రావణ మాసంలో ఐదు వారాల పాటు అమ్మ వారికి సాక సమర్పించనున్నామని తెలియజేసారు.ఈ సందర్భంగా భక్తులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

తార్నాక, జులై 26 ప్రభాతవార్త: తార్నాక ఐఎస్ఓ జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఇదే కళాశాలలో ఎంపీహెచ్‌డబ్ల్యూ,ఎంఎల్‌టి చదువుతున్న విద్యార్థులు ఈ వైద్యశిభిరం ద్వార స్థానికులకు బీపీ, షుగర్, బ్లడ్ గ్రూపింగ్, డయాబెటిక్ చెకప్, డైట్ బ్యాలన్స్ కౌన్సిలింగ్ వంటి సేవలను ఉచితంగా అందించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డా. ఉమా కొంపల్లి మాట్లాడుతూ పారా మెడికల్ నర్సింగ్, ల్యాబ్ టెక్నీషియన్ చదువుతున్న తమ విద్యార్థులకు గాంధీ హాస్పిటల్ ఇంటర్నిషిప్‌ను ఇప్పిస్తున్నామన్నారు. పారామెడికల్ కోర్సులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. పారామెడికల్ కోర్సులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందన్నారు. పారా మెడికల్ మెడికల్ కోర్సు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ హాస్పిటల్, కార్పోరేట్ హాస్పిటల్లో మంచి ఉద్యోగ అవకాశాలున్నాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా తమ విద్యార్థులు వివిధ హాస్పిటల్లో ఉద్యోగాలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీన్ మనోహర్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రతిభ, అధ్యాపకులు శివకుమార్, షాలిని తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు

ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్‌ను సత్కరిస్తున్న కాంగ్రెస్ నేత తొలుపునూరి కృష్ణగౌడ్, చిత్రంలో పిసిసి కార్యదర్శి లక్పతి యాదగిరిగౌడ్ తదితరులు

హైదరాబాద్, జూలై 26, ప్రభాతవార్త

ప్రోటోకాల్ అండ్ పబ్లిక్ రిలేషన్ ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్‌ను పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు శనివారం కలుసుకున్నారు. పిసిసి కార్యదర్శి లక్పతి యాదగిరిగౌడ్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్, మాజీ లేబర్ బోర్డు వైస్‌చైర్మన్ నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్‌రావు, కైలాష్‌పతి గౌడ్ తదితరులు వేణుగోపాల్‌ను కలుసుకుని శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆదివారం జరిగే బోనాల వేడుకల్లో పాల్గొనాల్సిందిగా ఆయన్ను ఆహ్వానించారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన

కుంకుమార్చన చేస్తున్న మాతృమూర్తులు,

చాంద్రాయణగుట్ట, జూలై 26 ప్రభాతవార్త,

ఆషాడమాస బోనాల జాతర ఉత్సవాలలో భాగంగా గౌలిపురా శ్రీ మాతేశ్వరీ భారతమాత దేవాలయంలో శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ ఎర్మని కైలాష్‌వీర్ గంగపుత్ర ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయం ప్రాంగణంలో సుమారు 400 మంది మాతృమూర్తులు పాల్గొని కుంకుమార్చన చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు చర్మాని రూప్‌రాజ్ దంపతులకు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మధుసూదన్, సుమన్, సాయిబాబు, బి.వై.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్

దేవాలయాల వద్ద అభివృద్ధి పనులు పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి,జూలై 26 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీ,పద్మ శాలిపురం ప్రాంతాలలో బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా దేవాలయాల పరిసర ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం జిహెచ్ఎంసి,వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండ సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని,పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, నరసింహారెడ్డి,అవినాష్, మల్లిఖార్జున్, జిహెచ్ఎంసి ఎఇ నరసిం హమూర్తి,వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, వాటర్ వర్క్స్ సూపర్ వైజర్ వినయ్ పాల్గొన్నారు.

న్యాయ విద్య ఎంతో పవిత్రమైంది

-లీగల్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయలక్ష్మి

కార్యక్రమంలో పాల్గొన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం లీగల్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.విజయలక్ష్మి

చిక్కడపల్లి, జూలై 26ప్రభాతవార్త:

న్యాయ విద్య ఎంతో పవిత్రమైందని ఉస్మానియా విశ్వవిద్యాలయం లీగల్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం సాయంత్రం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ లా కళాశాల ఆధ్వర్యంలో జాతీయ ముట్‌కోర్టు పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ విజయలక్ష్మి పోటీలను ప్రారంభించి ప్రసంగించారు. ఈరకమైన కార్యక్రమాలు నిర్వహణ వల్ల భవిష్యత్తు సమాజంలో అద్భుతమైన న్యాయవ్యవస్థ నిర్మాణానికి దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు థియరీతో పాటు క్షేత్రస్థాయిలో ఎలా ఉండాలో, ఏ విధంగా నైపుణ్యాలు ఉంచుకోవాలో ఈ కార్యక్రమాలు తెలుపుతాయన్నారు. అంబేద్కర్ విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ రిషికాంత్, లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సృజన తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 8 మూట్‌కోర్టులు ఏర్పాటు చేసి మొత్తం 18గ్రూపులు వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొనగా పూర్వ విద్యార్థులు న్యాయవరులు, న్యాయ నిర్మాతలు పాల్గొనగా, ప్రిన్సిపాల్‌గా ఎల్ఎల్‌పి సుబ్బారాయుడు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గాంధీ



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

వివేకానందనగర్ కాలనీ, జూలై 26, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద విడుదలైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అని అనారోగ్యానికి గురైన స్తోమతలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వారికి చెక్కులను అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, పోతుల రాజేందర్, బ్రేక్ శ్రీనివాస్, జిల్లా గణేష్, కాశీనాథ్ యాదవ్, అనిల్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ చౌదరి, జోగిపేట భాస్కర్, శ్రీధర్‌రెడ్డి, రఘునాథరావు, అంకారావు, అనిల్, శ్రీశైలం, నర్సింగ్, నరసింహ, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తాం

జియాగూడ మహంకాళి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న నిర్వాహకులు

జియాగూడ,జూలై26ప్రభాతవార్త: ఆషాడ మాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా జియాగూడలోని చారిత్రాత్మకమైన మహంకాళి ఆలయంలో అంగరంగ వైభవంగా బోనాలు నిర్వహిస్తామని ఆలయకమిటి చైర్మన్ గొడుగు అంజనేయులు ముదిరాజ్ తెలిపారు.ఈసందర్భంగా జియాగూడకు అమ్మవారి గ్రామ దేవతగా కొలుచుకుంటామన్నారు.ఈనెల 28, 29వ తేదిలల్లో బోనాల ఉత్సవాలను ఆదివారం ఉదయం అమ్మవారికి బోనాలను సమర్పించడం జరుగుతుందన్నారు.అమ్మవారికి పలహారపుబండ్ల ఊరేగింపు,పోతరాజు ఆటపాటలతో సంజయ్‌నగర్‌కు వెళ్తుందన్నారు.ఆలయంలో బోనాలు,శరన్ననవరాత్రి,వరలక్ష్మివ్రతం,పౌర్ణమి వేడుకలను ఘనంగా చేయడం జరుగుతుందన్నారు.భక్తులకు అన్నదానం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటి ప్రతినిధులు ఆకుల సుదర్శన్,పి.బాలకృష్ణా, శ్రీనివాస్,బి.బాలకృష్ణ,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన ఆషాడ మాసం ఆడపడుచుల గోరింటాకు వేడుకలు

నార్సింగి, జూలై 26 ప్రభాతవార్త :

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని శ్రీ బుజిలీ మహంకాళీ అమ్మవారి ఆలయంలో "ఆషాడమాసం ఆడపడుచుల గోరింటాకు" వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో ఆడ పడుచులతో కలిసి మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ గోరింటాకు పెట్టుకొని ఆనందపరవశురాలయ్యింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వందలాది మంది మహిళలతో కలిసి మహిమాన్విత అమ్మవారి ఆలయంలో గోరింటాకు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఆషాడమాసం వచ్చిందంటే అందంగా ముస్తాబు చేసిన బోనాలతో అమ్మవారిని కొలువడం, అంటు వ్యాధుల నుంచి కాపాడాలని కోరడం ఆచారంగా వస్తుందన్నారు. అలాగే గోరింటాకు పెట్టుకోవడం కూడా ఆరోగ్య లక్షణమేనని తెలిపారు. హిందూ సంస్కృతిలో జరిపే ప్రతీ పండగ, ఆచారం వెనుకాల ఆరోగ్య రహస్యం దాగి ఉంటుందన్నారు. బోనాలకు వాడే మట్టి కుండ, వేపాకులు, నువ్వుల నూనె, పసుపు, కుంకుమ ఇవన్నీ వ్యాధులను కలిగించే వైరస్‌లు, బ్యాక్టీరియాలను దూరం చేసేవే అని తెలిపారు. వైరస్‌లు దూరమయితే వ్యాధులు మన దరికి చేరవని, అందుకే ప్రతీ ఏటా బోనాల పర్వదినం జరపుకోవడం సాంప్రదాయంగా వస్తుందని మేయర్ లతాగౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారిని స్తుతిస్తూ భక్తిగతాలాపన చేస్తూ, గోరింటాకును పెట్టుకొని మురిసిపోయారు. మణికొండలో సైతం బిఆర్ఎస్ మహిళా నాయకురాలు రూపారెడ్డి ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చేతులపై అందమైన డిజైన్లలో గోరింటాకు పెట్టుకొని సంబరపడ్డారు.

బండ్లగూడ కార్పోరేషన్‌లోని శ్రీబుజిలీ మహంకాళీ అమ్మవారి ఆలయంలో జరిగిన ఆషాడమాసం ఆడ పడుచుల గోరింటాకు వేడుకల్లో పాల్గొన్న మేయర్ లతాగౌడ్.

సినారె సాహిత్య రచనలన్నీ అధ్యయనం చేయాలి : ఎ. శ్రీధర్

ప్రముఖ కథా రచయిత్రి డాక్టర్ సి.మృణాళినిలను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, జూలై 26 ప్రభాతవార్త:

సినారె సాహిత్యం, రచనలన్ని అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ గ్రంథాలయ పరిషత్ పూర్వ చైర్మన్ అయాచితం శ్రీధర్ అన్నారు. శుక్రవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో రాగరాగిణి సాహితీ, సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవి. రమణకుమారి, ఎంవి.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో జ్ఞానపీఠ పురస్కారగ్రహీత, పద్మభూషణ్ డాక్టర్ సి.నారాయణరెడ్డి జయంతి సందర్భంగా ప్రముఖ కథా రచయిత్రి డాక్టర్ సి.మృణాళికి ఆత్మీయ సత్కార కార్యక్రమం దక్షిణమధ్యరైల్వే పూర్వ జనరల్ మేనేజర్ సి.రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. పురస్కారాన్ని ప్రదానం చేసిన అనంతరం అయాచితం శ్రీధర్ మాట్లాడుతూ ఎంత ఒదిగి ఉండాలో తెలిసిన వ్యక్తి సినారె అని అన్నారు. సమకాలీన సమాజంలో బీపీలు షుగర్‌లు పరిపాటిగా మారాయని, అవి కొద్దిగా తగ్గించుకోవాలంటే సినారె రచించిన గజళ్ళు వింటే జీవిత సారాన్ని, జీవిత సత్యాన్ని, వేదాంతాన్ని అన్ని మేళవించిన గజళ్ళు రచించారని అవి వింటే వాటి నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని 'సంగీత సాహిత్య సమలంకృతే' పేరుతో సినారె సినీగీత విభావరి ఉంటుందని, ఎం.వి.రమణకుమారి స్వరసారథ్యంలో గాయనీ గాయకులు ఎంఆర్.శశిరేఖ, స్వర్ణమంగళంపల్లి, పి.విజయకుమార్, ఎన్.బి.ఖాసీమ్, వి.ప్రభాకరరావు, అంబాదాస్, కె.సుధాకర్ గానం చేస్తారని, వ్యాఖ్యాతగా ఎం.ఆనంద్ వ్యవహరించారు.

గిరిజనుల హామీలకు భరోసా లేని రాష్ట్ర బడ్జెట్ : రఘు ఎరుకల

సైఫాబాద్, జులై 26 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగాన

గురుకుల పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

మొక్కలు నాటండి ..పచ్చదనాన్ని పెంచండి

ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, జూలై 26 ప్రభాతవార్త: మొక్కలు నాటి చెట్లను పెంచడంతోపాటు వాటినిరక్షించడం ఎంతో ముఖ్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులోగల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, మోడల్ డిగ్రీ కళాశాల, మహాత్మజోతిబాపులే స్కూల్‌లో ఆయన ఆయా శాఖల అధికారులతో కలిసి మొక్కలను నాటారు. మానవ మనుగడకు చెట్లు ఎంతో ముఖ్యమని వాటిని రక్షించడం అంతే బాధ్యత అని అన్నారు. చెట్ల లేకపోడంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరు తమకు ఉన్న ఇంటి స్థలాల్లో, భూముల్లో చెట్లను బాగా పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్‌సేట్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి,జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కళింగ కృష్ణకుమార్, మెడల్ కాలేజీ ప్రిన్సిపల్, మహాత్మ జ్యోతిరావు పూలే ప్రిన్సిపాల్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మండల కార్యవర్గ సమావేశం

మాట్లాడుతున్న బిజెపి మండల అధ్యక్షులు పలుగు గోవర్ధన్‌రెడ్డి

గుమ్మడిదల, జూలై 26 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షులు పలుగు గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు వి. ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డిలు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే గ్రామ పంచాయితీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేసి అఖండ విజయం సాధించాలన్నారు. గ్రామ వార్డు నుంచి సర్పంచి, జెడ్పీటీసీ వరకు కార్యకర్తలు పోటీలో ఉండి గట్టి పోటీనిచ్చి విజయం సాధించాలని కోరారు. బీజేపీ కార్యకర్తలు సమన్వయం పాటించి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బుచ్చగారి రాంరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఐలేష్, శేఖర్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శ్యామల అంజిరెడ్డి, మాజీ అధ్యక్షులు రాజిరెడ్డి, చింతల యాదగిరి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పోచుగారి రవీందర్‌రెడ్డి, దళిత మోర్చా నరసింహ, బూత్ అధ్యక్షులు రామ్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సాయిరాంరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కృష్ణ ముదిరాజ్, మహిపాల్‌రెడ్డి, సంజీవ, ముత్యాలగౌడ్, వెంకట్‌రెడ్డి, శివరాత్రి రాజ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

కార్గిల్ అమరవీరులకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు, యువకులు

మనూర్, జూలై 26, ప్రభాతవార్త: మండలంలోని రాయిపల్లిలో యూత్ ట్రైనింగ్ కేంద్రంలో శుక్రవారం కార్గిల్ విజయ్ వివస్ కార్యక్రమాన్ని భవిష్య భారత్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి కార్గిల్ యుద్ధంలో పాల్గొని అమరులైన సైనికులకు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఆర్మీ సైనికులు నర్సింలు, లక్ష్మి నారాయణ, సయ్యద్, ఇమామ్, చంద్రశేఖర్, లక్ష్మయ్య, దశరథ్, మునిరత్న, కిష్టయ్య, కిషన్, భవిష్య భారత్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రస్మా ఆధ్వర్యంలో కార్గిల్ విజయోత్సవ ర్యాలీ

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

జవాన్లను సత్కరిస్తున్న దృశ్యం

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) ఆధ్వర్యంలో శుక్రవారం కార్గిల్ విజయోత్సవ ర్యాలీని పట్టణంలోని బిజేఆర్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు దాదాపు 3500ల మంది విద్యార్థులతో నిర్వహించారు.ర్యాలీకి ముఖ్యఅతిథిగా హాజరైన సిద్దిపేట డిసిపి మల్లారెడ్డి బిజెఆర్ చౌరస్తా వద్ద చెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం దేశభక్తి నినాదాలతో విద్యార్థులతో ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం సిద్దిపేట ఎసిపి మధు ప్రయివేట్ పాఠశాలల రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు జగ్గు మల్లారెడ్డి జిల్లా కార్గిల్ వీర జవాన్లను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రస్మా అధ్యక్షులు మల్లారెడ్డి, భగవాన్‌రెడ్డి, శ్రీకాంత్, సత్యం, సంపత్‌కుమార్, అలీ, సునైనా, స్వామి దాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పెద్దచెరువుకు గండి.. పూడ్చివేసిన అధికారులు

పాపన్నపేట, జూలై 26, ప్రభాతవార్త: మండల పరిధిలోని యూసూఫ్ పేట పెద్ద చెరువుకు శుక్రవారం గండిపడింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్థులు వెంటనే ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఏఈ విజయ్‌కుమార్ చెరువువద్దకు చేరుకుని జేసిబి సహాయంతో గ్రామస్థులతో కలిసి గండిని మట్టివేసి పూడ్చేశారు. గండిపడిన చెరువుకు ఏఈ పూడ్చింపడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ అధికారికి కృతజ్ఞతలు తెలిపారు.

గండి పడిన చెరువును పూడుస్తున్న అధికారులు

రామాయంపేట అభివృద్ధికి నిధులు కేటాయించాలి

బిజెపి పట్టణ అధ్యక్షుడు భానుచందర్

రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 26, ప్రభాతవార్త : రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని భారతీయ జనతా పార్టీ (బిజెపి) రామాయంపేట పట్టణ అధ్యక్షులు దమ్మయ్యగారి భానుచందర్ పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రం విఠల్ భవన్‌లో బిజెపి పట్టణ, మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పరంగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం పలు తీర్మాణాలు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్టీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ నేతృత్వంలో పట్టణ, మండలానికి సంబంధించిన ఏవైతే అభివృద్ధి పనులు చేయాల్సి ఉందో వాటిపై చర్చించి, తీర్మానం చేసి, ఆమోదం చేయడం జరిగింది. అంతే కాకుండా వాటిని బిజెపి రాష్ట్ర కార్యాలయాలకు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యంగా రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించినప్పటికి రెవెన్యూ డివిజన్‌కు సంబంధించి పూర్తిస్థాయిలో అధికారులను నియమించకపోవడంతో రెవెన్యూ డివిజన్ కార్యాలయం పేరుకు మాత్రమే ఉందని వారు ఆరోపించారు. ఎలాంటి పనులకైనా మెదక్ రెవెన్యూ డివిజన్‌కు వెళ్లవలసి వస్తుందని, పూర్తి స్థాయి అధికారులను నియమించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని తీర్మాణించారు. అంతే కాకుండా మల్లె చెర్వు మిని ట్యాంక్ బండ్ పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని, అభివృద్ధిలో ఎంతో వెనకబడిన రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం నిదులు కేటాయించి, మున్సిపాలిటీని అభివృద్ధి పరచాలని, గతంలో నియోజకవర్గంగా ఉండి పునర్విభజనలో నియోజకవర్గాన్ని కోల్పోయిన రామాయంపేటను తిరిగి నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని, మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదవారికి వెంటనే కేటాయించాలని, రామాయంపేట బస్టాండ్‌లో అన్ని డిపోల బస్సులను నిలుపుదల చేయాలని, పట్టణంలో సబ్‌కోర్టును ప్రభుత్వం వెంటనే మంజూరి చేయాలని, పట్టణంలోని ప్రధాన రహదారిపై బటర్‌ఫ్లై లైట్‌లు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్య సదుపాయాలు మరియు వైద్యులను వెంటనే ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా గైనాకాలజిస్టు,అనస్థిసియా డాక్టర్లను నియమించడంతో పాటు పట్టణంలోని పలు రకాల సమస్యలను ఉటంకిస్తూ తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిందమైన శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ పంజా విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నవాత్ రాజేంద్ర ప్రసాద్, వెల్ముల సిద్దరాములు, శంకర్‌గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు లావణ్య, బూత్ అధ్యక్షులు వినయ్, శ్రీకాంత్, భాష, మనీ, బండి గిరి, దోమకొండ శ్రీనివాస్, టంకరి లింగం, దువెన్నపల్లి నాగరాజు, భరత్, సందీప్, కనకరాజు, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భానుచందర్

మాట్లాడుతున్న గంగాడి మోహన్‌రెడ్డి

మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగురవేయాలి

-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్‌రెడ్డి

గజ్వేల్, జూలై 26 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో శుక్రవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగురవేయాలన్నారు. మరో నాలుగు మాసాలు అయితే మున్సిపల్‌లో పాలకవర్గం ఎన్నికలు అవుతాయని, ముందస్తుగానే బిజెపి నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి వార్డులో బిజెపి కార్యకర్తలు తిరిగి వార్డులో ఉన్న సమస్యలపై పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఎల్లు రాంరెడ్డి, దరం గురువారెడ్డి, మాదాడి జశ్వంత్‌రెడ్డి, న్యాయవాది నలగామ శ్రీనివాస్, కుడిక్యాల రాములు, శశిధర్‌రెడ్డి, నత్తి శివకుమార్, కొల్పుల నరేందర్, అయిల మహేందర్, మంద వెంకటేష్, నాగ ముదిరాజ్, మర్కంటి ఏగొండ, మేక ఉమ, సుమతి, సందీప్, మైస విజయ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నసాగర్ నిర్వాసితులను ఆదుకోవాలి

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి

గజ్వేల్, జూలై 26 (ప్రభాతవార్త): ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మల్లన్నసాగర్ భూనిర్వాసితుల పక్షాన బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కొండపోచమ్మ, మల్లన్నసాగర్ ప్రాజెక్టుల మూలంగా అనేక గ్రామాలు ముంపునకు గురయ్యాయని, ప్రాజెక్టు భూసేకరణ ప్రారంభ సమయంలో గత ప్రభుత్వం చెప్పిన ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలు, నష్టపరిహారాలు, గ్రామ ప్రజల కోసం నిర్మించిన కాలనీల్లో అసౌకర్యాలు అసంపూర్తిగా ఉన్నాయని, గత ప్రభుత్వంలో అధికారులు గుడికి గుడి, బడికి బడి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పి కల్పించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ముంపు గ్రామాల ప్రజలను ఆదుకోవాలని కోరారు.

శని త్రయోదశి మహోత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి

దాతలకు సన్మానం చేస్తున్న చంద్రశేఖరశర్మ సిద్ధాంతి

వర్గల్, జూలై 26 (ప్రభాతవార్త): ఆలయ ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని త్వరలో జరగనున్న శని త్రయోదశి మహోత్సవాలు, శ్రీ వినాయక చవితి నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని వర్గల్ విద్యాసరస్వతి క్షేత్ర వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. శుక్రవారం వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రం వద్ద నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఆగస్టు 17వతేదీ, 31వ తేదీలలో జరగనున్న శని త్రయోదశి మహోత్సవాలు, సెప్టెంబర్ 7న ప్రారంభం కానున్న శ్రీ వినాయక చదివి నవరాత్రుల విజయవంతానికి కమిటీ సభ్యులు ఇప్పటి నుండే ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే శ్రీ వసంత పంచమి, శ్రీ చంద్రమౌళీశ్వర ప్రతిష్ట మహోత్సవం తదితర పర్వదినాలను కమిటీ సభ్యుల సహకారంతో విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రతి నెల నిర్వహించే శ్రవణ నక్షత్ర మహోత్సవం, కృతిక నక్షత్ర మహోత్సవంల విజయవంతానికి కమిటీ సభ్యులు మరింత దృష్టి పెట్టాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి దాతల సహకారం ఎంతో ఉందని, ప్రతి ఉత్సవానికి సహకరిస్తున్న డాక్టర్ రాజేశ్వరరావును సిద్ధాంతి చంద్రశేఖరశర్మ నేతృత్వంలో కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా ఆలయం వద్ద భద్రతా ఏర్పాట్లు, ప్రతినిత్యం వచ్చే భక్తులకు ఆలయాల దివ్యదర్శనం, సౌకర్యాలు కల్పించాల్సిన సదుపాయాలు, వేద పాఠశాల నిర్వహణ, నిత్యాన్నదానం, ఆలయాల నిర్వహణ తదితర అంశాలపై ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధాంతి చంద్రశేఖరశర్మ పలు సూచనలు చేశారు. కాగా ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న సభ్యులు, దాతలు, ప్రతి ఒక్కరిపై అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులు ఉంటాయని వివరించారు.

కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు

మర్కుక్, జూలై 26 (ప్రభాతవార్త): కార్గిల్ విజయ్ దివస్ వేడుకలను పురస్కరించుకొని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో వీర జవాన్‌లకు విద్యార్థులు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బాలకిషన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జులై 26న జరుపుకునే కార్గిల్ విజయ్ దివస్ భారతదేశ చరిత్రలో ఒక ముఖ్యమైన, మరపురాని 1999 రోజు అని గుర్తు చేశారు. కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్‌పై భారత సాయుధ దళాల విజయాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హారిక, చిన్నికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న విద్యార్థులు

మాట్లాడుతున్న కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

భూనిర్వాసితులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

అక్కన్నపేట, జూలై 26,ప్రభాతవార్త : గౌరవెల్లి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితులపై గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కరివేద మైపాల్‌రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం అక్కన్నపేట మండల కేంద్రంలో పార్టీ మండల కార్యవర్గ సమావేశం బిజెవైఎం మండల అధ్యక్షులు మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నందున పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలుకు ప్రతీ గ్రామంలో ఆందోళనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఓట్ల కోసం నిర్వాసితుల వద్దకు వచ్చి న్యాయం చేస్తానని నమ్మబలికి ఆరు నెలలు పూర్తవుతున్నా న్యాయం చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.వెంటనే మంత్రి ఈ విషయంలో చొరవ తీసుకుని నిర్వాసితులపై పెట్టిన కేసులు ఎత్తివేయడంతో పాటు వారికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేణుగోపాల్‌రావు, గొల్లపల్లి వీరాచారి,కర్ణకంటి నరేష్,సంపత్,సుమణ్,రాకేష్‌రెడ్డి,నునావత్ మోహన్‌నాయక్,సురేష్‌రైనాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

అబద్దాల పునాదులపై పరిపాలన చేస్తున్న కాంగ్రెస్

బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సుద్దాల చంద్రయ్య

మాట్లాడుతున్న సుద్దాల చంద్రయ్య

హుస్నాబాద్ రూరల్, జూలై 26, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాల పునాదుల మీద పరిపాలన చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లిఖార్జునరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం మండలంలోని జిల్లలగడ్డ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో ప్రజలకు అభూతకల్పన చూపిస్తూ అంకెల గారడీ చేస్తున్నారన్నారు.రాష్ట్ర బడ్జెట్ గొప్పలు చెప్పుకోవడానికి తప్ప హామీల అమలుచు నోచుకునే పరిస్థితి కనిపించడం లేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు,రైతు బీమా పథకాలను తీసుకొస్తే ఈ పథకాలను కాంగ్రెస్ తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు హామీలు అమలు చేయలేకపోయారని గుర్తు చేశారు. ఏది ఏమైనా ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రచార కార్యదర్శి సూరంపల్లి వర్ధరాం,యువజన సంఘం నాయకులు రమేష్, సంపత్, లక్ష్మన్ పాల్గొన్నారు.

సొసైటీ మాజీ చైర్మన్‌ను పరామర్శించిన చంద్రశేఖర్‌రెడ్డి

సిర్గాపూర్, జూలై 26, ప్రభాతవార్త: బొక్కస్‌గాం సొసైటీ మాజీ చైర్మన్ మోహన్‌రెడ్డిని శుక్రవారం డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శించారు. అనారోగ్యంతో అవస్థలు పడుతున్న మోహన్‌రెడ్డిని గ్రామంలోని ఇంట్లో కలుసుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు పండరిరెడ్డి, శివరాజ్, డి రాంరెడ్డి, జె రాంరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ మాదవరావు పాటిల్, ముబారక్‌పూర్ మాజీ సర్పంచ్ శ్రీశైలం, వీరరెడ్డి, పోతిరెడ్డి, లక్ష్మణ్, వెంకట్‌రెడ్డి, సుభాష్, పిరయ్య, సంగారెడ్డి, శివాజి, జైరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బదలీ అయిన కార్యదర్శులకు ఘనంగా వీడ్కోలు

ఝరాసంగం, జూలై 26, ప్రభాతవార్త: మండలంలోని బిడెకన్నె గ్రామ పంచాయితీలలో 18 సంవత్సరాలుగా పంచాయితీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి న్యాల్‌కల్ మండలంలోని హుసెల్లి పంచాయితీకి బదిలీపై వెళుతున్న శివశంకర్‌ను శుక్రవారం గ్రామస్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. శివశంకర్ గ్రామస్థులకు అందించిన సేవలను ఈ సందర్భంగా గ్రామ నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో సాయిరెడ్డి, సంజీవ్, యం మోహన్, సిహెచ్ రవీందర్, శివన్న, లక్ష్మి నారాయణ, చెన్నారెడ్డి, యం మధుకర్, మైబు, రాజు, మల్లేష్, చిన్న, యం సుదర్శన్, వినోద్, నెల్సన్ పాల్గొన్నారు.

బదిలీపై వెళుతున్న కార్యదర్శిని సన్మానిస్తున్న దృశ్యం



బదిలీపై వెళ్తున్న ఉద్యోగులను సన్మానిస్తున్న రాజమౌళి

ఉద్యోగులకు బదిలీ సర్వ సాధారణం

గజ్వేల్ టౌన్, జూలై 26 (ప్రభాతవార్త): ఉద్యోగులకు బదిలీ సర్వ సాధారణమని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి అన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రాఖీబ్, జూనియర్ అసిస్టెంట్ శివకుమార్‌లు సిద్దిపేటకు బదిలీ కాగా శుక్రవారం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చందు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం ఎన్నికలు.. ఏకగ్రీవం

-అధ్యక్షుడిగా డాక్టర్ రాజారాం

నూతన అధ్యక్షుడు రాజారాంను సన్మానిస్తున్న ఎన్నికల నిర్వాహకులు

గజ్వేల్, జూలై 26 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పద్మశాలి సంఘం ఎన్నికలు ఆగస్టు 4వ తేదీన జరగాల్సివుండగా శుక్రవారం పద్మశాలి సంఘం ఎన్నికల నిర్వాహకులు తలకొక్కుల రాజు, కమిటీ సభ్యులు గాడిపల్లి భాస్కర్, తలకొక్కుల లక్ష్మణ్, ఏడెల్లి రామచంద్రం, బొల్లిబొత్తుల దేవదాస్‌లు ఏకగ్రీవం కోసం ప్రయత్నించారు. పద్మశాలి సంఘం సభ్యులు వారి మాట ప్రకారం ఒక సంవత్సరానికి గానూ అధ్యక్షునిగా డాక్టర్ రాజారాంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారితో పాటు కార్యవర్గ సభ్యులుగా గాడిపల్లి శ్రీనివాస్, తలకొక్కుల దుర్గాప్రసాద్, స్వర్గం రాజేశం, వలందాస్ సత్యనారాయణ, గాడిపల్లి విజయ్‌కుమార్, తలకొక్కుల ప్రేమ్ కుమార్, తుమ్మ శ్రీనివాస్, సూరం లింగం, సబ్బని నరేష్, కోట కిషోర్, దేవసాని వాసుదేవ్, మంగలిపల్లి సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడు డాక్టర్ రాజారాం మాట్లాడుతూ పద్మశాలి సంఘం అధ్యక్షునిగా సంవత్సరం కాలంపాటు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. పద్మశాలి సంఘం ఇలాగే ఐక్యమత్యంతో ముందుకు సాగాలని, సంఘ సభ్యులు అంతా సహకరించాలన్నారు. ఫంక్షన్‌హాల్ అభివృద్ధికి కృషి చేస్తానని, తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందున ఎన్నికల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

శివాలయం భూములను పరిరక్షిస్తాం : నర్సారెడ్డి

గజ్వేల్, జూలై 26 (ప్రభాతవార్త): గజ్వేల్ పట్టణంలో ఉన్న శివాలయం భూములపై వస్తున్న పుకార్లను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి ఖండించారు. శుక్రవారం ఆయన నివాసంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శివాలయం భూమి పరిరక్షణ కోసం కృషి చేస్తానని, ఆలయ భూములను కబ్జాకు గురికాకుండా చూస్తానన్నారు. దేవునికి సంబంధించిన భూమి దేవాలయానికే ఉంటుందని, ఆ భూమితో ఎవరికి ఎలాంటి సంబంధం లేదన్నారు. లేనిపోని పుకార్లు చేయడం సరైందికాదని, భూమిని పరిరక్షించే బాధ్యత తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, భూంరెడ్డి, రంగారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, సర్దార్‌ఖాన్, సమీర్ తదితరులు ఉన్నారు.

నర్సారెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు

మాట్లాడుతున్న గాడిపల్లి భాస్కర్

గజ్వేల్, జూలై 26 (ప్రభాతవార్త): కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డిపై సోషల్ మీడియాలో వస్తున్న అవాస్తవాలపై గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నిమ్మ రంగారెడ్డి ఖండించారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి నివాసంలో వారు మాట

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

-వనమహోత్సవంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, జూలై 26, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి అవి చెట్లుగా పెరిగే వరకు రక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని ట్రైబుల్ వెల్ఫేర్ పాఠశాలలో, ప్రభుత్వ డిగ్రి కళాశాలలో వనమహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ వృక్షాలను మనం కాపాడితే అవి మాన వాళిని కాపాడతాయన్నారు. ఇటీవల ముగిసిన ఎండా కాలంలో ఎండ వేడిమి ఎలా ఉందో అందరికి తెలుసని, అందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్‌సేట్, నాయకులు రమేష్‌చౌహాన్, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు వివేకానంద, హన్మండ్లు, రాజేష్, సద్దాం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ప్లాంటేషన్‌ను పరిశీలించిన మండల స్పెషల్ ఆఫీసర్

కంగ్టి, జూలై 26 ప్రభాతవార్త: మండల పరిధిలోని తుర్కపడగామ్‌లో జరుగుతున్న ప్లాంటేషన్ కార్యక్రమాన్ని కంగ్టి మండల ప్రత్యేక అధికారి నూతన్‌కుమార్ అగ్రికల్చర్ ఏడీ పరిశీలించారు. శుక్రవారం మండలంలో జరుగుతున్న ప్లాంటేషన్‌లో జరుగుతున్న పనులు, నాటిన మొక్కలను కాపాడాలని పంచాయతీ కార్యదర్శులను సూచించారు. కాగా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉంటూ గ్రామం పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని అన్నారు. ముందు జాగ్రత్త చర్యగా గ్రామంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్తయ్య, పంచాయతీ కార్యదర్శి సుభాష్, దేవదాస్, ఏపీఓ నర్సింహ, టీఏలు తదితరులు పాల్గొన్నారు.

ఆలీ అబ్బాస్ జాతర పోస్టర్ ఆవిష్కరణ

ఆలీ అబ్బాస్ జాతర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

గుమ్మడిదల, జూలై 26 ప్రభాతవార్త: గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామంలో ఆదివారం నుండి ప్రారంభమయ్యే ఆలీ అబ్బాస్ జాతర గోడ పత్రికను శుక్రవారం పటాన్‌చెరులోని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని, కులమతాలకు అతీతంగా ఆలీ అబ్బాస్ జాతర గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆదివారం సవారు లేపుట,సోమవారం జాతర, మంగళవారం నిమగ్నం ఉంటుందని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నందగిరి కిషన్‌రావు, నందగిరి ప్రభాకర్ రావు, వెంకట్రావు, రాఘేంద్రరావు, మాజీ సర్పంచి కంజర్ల శ్రీనివాస్, ఉప సర్పంచి దయానంద్, వార్డు సభ్యులు మహేష్, దయానంద్, నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ బస్‌స్టాండ్‌ను పరిశుభ్రంగా ఉంచాలి

మెదక్ ఆర్డీవో రమాదేవి

ప్రయాణికులతో మాట్లాడుతున్న ఆర్డీవో రమాదేవి

సంగారెడ్డి బ్యూరో, జూలై 26 ప్రభాతవార్త: మెదక్ బస్‌స్టాండ్‌ను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రయాణికులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని మెదక్ ఆర్డీవో రమాదేవి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బస్‌స్టాండ్‌ను మెదక్ ఆర్డీవో రమాదేవి, తహశీల్దార్ శ్రీనివాస్‌లు డిపో మేనేజర్ సురేఖతో కలిసి బస్టాండ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి ప్రయాణికులను బస్‌స్టాండ్‌లో ఉన్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. బస్సుల సమయపాలన, ప్రయాణికులకు గల అసౌకర్యాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్‌స్టాండ్ ఏరియా అంతా పరిశుభ్రంగా ఉంచాలని, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని అన్నారు. బస్‌స్టాండ్ ఏరియాలో నీరు నిలువ కుండా సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. బస్‌స్టాండ్ ఏరియాలో ఉన్న కిరాణా షాపులలో సరసమైన ధరలకే వస్తువులను అమ్మాలని, ఒకవేళ అధిక ధరలకు వస్తువులను అమ్మితే చర్యలు తీసుకుంటామని నిర్వాహకులను హెచ్చరించారు. ప్రయాణిలకులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

అల్లాదుర్గంలో బిజెపి సెల్యూట్ తెలంగాణ

అల్లాదుర్గం, జూలై 26, ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి భారతతీయ జనతా పార్టీ తరపున 8 మంది పార్లవమెంట్ సభ్యులను పార్లమెంట్ మెట్లు ఎక్కించారని రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు చంద్రగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన అల్లాదుర్గలో మండల స్థాయి పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు చంద్రగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రం నుంచి 8 మంది పార్లమెంట్ పార్లమెంట్ సభ్యులను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా సెల్యూట్ తెలంగాణ ప్రజలు అనే అంశంతో అల్లాదుర్గంలో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నెల 29వ తారీఖు వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, జిల్లా నాయకులు కే బ్రహ్మం, మండల కార్యదర్శి కాల రాములు, నాయకులు సాయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న చంద్రగౌడ్

చిన్నపాటి వర్షానికే రోడ్లు చిత్తడి చిత్తడి

పట్టించుకోని పాలకులు, అధికారులు

సిద్దిపేట రూరల్, జూలై 26, ప్రభాతవార్త : సిద్దిపేటలో జరిగిన అభివృద్ధి దేశానికి, రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని డబ్బా కొట్టుకోవమే తప్ప జిల్లా కేంద్రంలోని 18 వార్డులోని హనుమాన్‌నగర్, శంకర్‌నగర్‌లో వర్షానికి బురదమయైన రోడ్లను చూస్తుంటే అభివృద్ధి ఎలా ఉందో అర్థమవుతుంది. ఆయాకాలనీలో సీసీరోడ్లు లేకపోవడంతో చిన్నపాటి వర్షానికి బురదమయంగా మారుతుండడంతో బాట సారులు,వాహనచోదకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం కాలినకడన నవడవలంటే నడవ లేని స్థితిలో రోడ్లు బురద మాయంగా మారిపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ చైర్మన్, కమిషనర్ స్పందించి బురదమయంగా మారుతున్న రోడ్లను సీసీ రోడ్లుగా మార్చాలని అయా కాలనీల ప్రజలు కోరుతున్నారు.

హనుమాన్‌నగర్‌లో బురదమయంగా మారిన రోడ్డు

ఎవరికి చెప్పిన పట్టించుకోవడం లేదు

కౌన్సిలర్ అడ్డగట్ట కావేరి అంజి

18వ వార్డులోని వివిధ కాలనీలో ప్రజలు పలు సమస్యలతో సతమతమవుతున్నారని..సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్‌కు, మున్సిపల్ అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న ఫలితం మాత్రం శూన్యమని కౌన్సిలర్ అడగట్ట కావేరిఅంజి, బిఆర్ఎస్ నాయకులు అడగట్ట శేఖర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ వార్డు నుంచి వివిధ పన్నుల రూపంలో కోట్లరూపాయాల ఆదాయం అందిస్తున్న వార్డులో ప్రజల సమస్యలను మాత్రం పరిష్కరించడం లేదన్నారు. హనుమాన్‌నగర్, శంకర్‌నగర్‌లో వివిధ రూపాలలో సుమారు కోటి పది లక్షలు వసూలు చేశారని వారు ఆరోపించారు. వసూలు చేసిన డబ్బులతోనైనా బురదమయంగా మారుతున్న రోడ్లలో సీసీరోడ్లు వేయాలని విన్నవిస్తే పట్టించుకునే నాథుడు లేడని వాపోతున్నారు. గత వారం రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందించిన ఫలితం శూన్యమంటున్నారు.

పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు

బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

జహీరాబాద్, జూలై 26, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేశారని భారతీయ జనతా పార్టీ నాయకులు శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని జాతీయ రహదారిపై ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను నాయకులు దగ్గం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జహీరాబాద్ అసెంబ్లి కన్వీనర్ నౌబాద్ జగన్నాథం మాట్లాడుతూ సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం రైతులను దగా చేయడం కాదా అని ప్రశ్నించారు. మైనార్టీ సంక్షేమ కొరకు మూడు వేల కోట్లు ప్రకటించిన ప్రభుత్వం దేవాదాయ శాఖకు బడ్జెట్‌లో నయాపైసా కేటాయించకపోవడం హిందువులను అవమానించడం కాదా అని మండిపడ్డారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి బక్కయ్యగుప్త, జిల్లా సహ కోశాధికారి శ్రీనివాస్‌గుప్తా, పట్టణ అధ్యక్షులు విశ్వనాథ్ స్వామి, ఆయా మండలాల అధ్యక్షులు, నాయకులు వైద్యనాథ్, ఓంకార్ యాదవ్, బంటు విశ్వనాథ్, శ్రీకాంత్, ఎంజి దుర్గయ్య, కిష్టన్న, మోహన్, బండి వెంకట్, విశ్వనాథ్‌యాదవ్, పూల సంతోష్, సోమ అనిల్, ప్రశాంత్ పాటిల్, సతీష్, రాఘవేందర్ నాయక్, పాలింకర్ సంతోష్, మల్లేష్, హరీష్, రమేష్, నీలేష్, బోడ రాజు, ప్రవీణ్, శ్రీకాంత్, గోపాల్, శ్రీనివాస్ యాదవ్, శేఖర్, దశరథ్, జగదీష్, రమేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీని అమలు చేయడం హర్షణీయం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు

గుమ్మడిదల, జూలై 26 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంతో అన్నదాతలు ఆనందంలో మునిగి తేలారు. శుక్రవారం రైతులనుఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుట్ట నర్సింగ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు 2 లక్షల రుణమాఫీని అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, రైతు సంరక్షణ సమితి అధ్యక్షులు సింగ్‌రెడ్డి భాస్కర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాటను హేళన చేసిన బీఆర్ఎస్, బీజేపీ నేతలకు చెంపపెట్టులా అయిందన్నారు. ఇచ్చిన మాటను సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, దీవెనలతో రైతులను ఇచ్చిన మాట నిలబెట్టుకుంది కేవలం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన దొంగ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని గుర్తు చేశారు. ఆగస్టు 15 లోగా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మూడు దఫాలుగా రుణమాఫీ చేసి రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా రైతుల పట్ల ఏకాగ్రత కలిగిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. దేశంలోనే ఒకేరోజు తొలిసారిగా 7000 కోట్ల రూపాయలను 11 లక్షల 50 వేల మంది రైతులకు రుణమాఫీ చేసి ఆ మొత్తాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు కృతజ్ఞతగా స్వచ్ఛందంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ సంబరాలు జరుపుకోవడం నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పురాతన కట్టడాలపై అవగాహన

వెల్దుర్తి, జూలై 26 ప్రభాతవార్త: నూతన విద్యావిధానం 2020 ప్రారంభమై నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణలోని అన్ని పాఠశాల్లో శిక్ష తత్సహ అనే కార్యక్రమం నిర్వహించాలని అధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వెల్దుర్తి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం హిల్లింగ్, గ్రామంలో గల పురాతన కట్టడాలు, పురాతన ఆలయాలను పాఠశాల ఉన్నత విద్యార్థులకు చూపించి అవగాహన కల్పించడం జరిగింది. అందులో భాగంగా పురాతన విఠలేశ్వర స్వామి ఆలయం, పరిసర ప్రాంతాలను విద్యార్థులకు చూపించడం జరిగిందని, కట్టడాలపైన రిటైర్డ్‌ఉపాధ్యాయులు వెంకటరమణ వివరించడం జరిగిందన్నారు. వీటివల్ల విద్యార్థులకు విషయ అవగాహన పెరిగి వారి విద్యా బుద్ధికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయులు శ్రీనివసారావు, నరసింహారెడ్డి, నవనీత, అమూల్య, వెంకారెడ్డి, జయసుధ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

మాచ్నూర్‌లో అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

30 ఇళ్ల స్థలాలు ఇతరకు కేటాయింపు

అధికారుల తీరుపై మాచ్నూర్ గ్రామస్థుల నిరసన

-బహిరంగంగా విచారణ చేయాలని గ్రామస్థుల డిమాండ్

ఝరాసంగం, జూలై 26, ప్రభాతవార్త: మండలంలోని మచ్నూర్ గ్రామస్థులు అధికారుల తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలోని ఒకరి ఇంటిని ఆ కుటుంబ సభ్యులకు తెలియకుండా మరో వ్యక్తికి, ఇతర గ్రామానికి చెందిన వ్యక్తుల పేర్లపై మార్పిడి చేసి అన్యాయానికి తెగపడ్డ విషయం పాఠకులకు విధితమే. గ్రామంలో జరిగిన అవకతవకలపై గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం డిఎల్‌పిఓ అమృత, మండల ప్రత్యేక అధికారి హైనిష్, ఎంపిడిఓ సుధాకార్‌లు గ్రామంలోని పంచాయితీ కార్యాలయంలో విచారణ చేపడుతుండగా గ్రామస్థులు బహిరంగంగా గ్రామంలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ పంచాయితీ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ నరేష్ గ్రామానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి గ్రామస్థులకు నచ్చచెప్పడంతో సఫలీకృతులయ్యారు. సరైన తీరుగా విచారణ చేపట్టి బాధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అధికారులు గ్రామస్థులకు హామి చేశారు.

అన్ని దానాలకన్నా రక్తదానం మిన్నా: సిఐ

నారాయణఖేడ్, జూలై 26 ప్రభాతవార్త: అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని సీఐ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీమహాలక్ష్మి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవం సందర్భంగా నారాయణఖేడ్‌లో బ్లడ్‌డోనర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి భారీ స్పందన వచ్చింది. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వీరజవానుల కోసం రక్తదానం చేయడం ఎంతో అభినందనీయమన్నారు. దేశం కోసం అసువులు బాసిన వీరజవానులు ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడుతున్నారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు ముజహద్ చిస్తీ, సభ్యులు ఓంప్రకాష్, కోటారి నర్సింలు, సంతోష్‌రావు పాటిల్, ఎస్.చిరంజీవి, అర్జున్, నాథన్ డ్యాని, సంగమేశ్వర్‌పాటిల్, రాజుకుమార్, శ్రీమహాలక్ష్మి ఆసుపత్రి సిబ్బంది మహ్మద్, శేఖర్, విఠల్, ప్రభుత్వ వైద్యులు శ్రీరంగం, సంగారెడ్డి ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు కౌన్సిలర్ విజయ్, ఖేడ్ బ్లడ్ స్టోరేజీ సెంటర్ సిబ్బంది సత్యనారాయణ, జగన్, స్టాఫ్ నర్సు లత, రాథోడ్, సుధాకర్, దత్తు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

కొల్చారం, జూలై 26 ప్రభాతవార్త: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం అని కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రమేష్, పంచాయితీ కార్యదర్శి అంజయ్యలు అన్నారు. శుక్రవారం కొల్చారంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఇళ్లలో డ్రమ్ములు, కుండీలలో, టైర్లల్లో నిలువ ఉన్న నీళ్లను పారబోయించారు. నిలువ ఉన్న నీటిలో దోమలు వ్యాప్తి చెంది వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో మదన్‌మోహన్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు ఉన్నారు.

విద్యా వలంట్లీను నియమించాలి

మనూర్, జూలై 26, ప్రభాతవార్త: విద్యా ప్రమాణాలు, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలోపెట్టుకుని మండలంలోని ఏకోపాధ్యాయ పాఠశాలల్లో, పోస్టులు ఖాళీగాఉన్న పాఠశాలల్లో విద్యావలంటీర్లను నియమించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలు చోటుచేసుకోగా మండలంలోని ఆయా పాఠశాలల నుంచి 13 మంది యస్‌జిటి, యుపిఎస్ నుంచి 12 మంది, ఉన్నత పాఠశాలల నుంచి 13 మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిపోయారు. ఉపాధ్యాయుల బదిలీలలో మండలంలోని పలు పాఠశాలల్లో ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయి. డిఎస్‌సి నియామకాలు నిర్వహించి ఉపాధ్యాయులు పాఠశాలలకు వచ్చేందుకు మరో రెండు, మూడు నెలలు పట్టే అవకాశం ఉంది, అంత వరకు ఏకోపాధ్యాయ పాఠశాలల్లో విధులు నిర్వహించే ఉపాధ్యాయలు సెలవుపైవెళితే పాఠశాల మూతపడక తప్పదు. విద్యార్థుల చదువులును దృష్టిలో పెట్టుకుని విద్యావలంటీర్లను భర్తీ చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవాచారి జోషి జిల్లా అధికారులకు సూచించారు.

ఫైఓవర్‌ను త్వరగా పూర్తి చేయాలి

జహీరాబాద్, జూలై 26, ప్రభాతవార్త: పట్టణ శివారులోని రైల్వే గేటు వద్ద నిర్మిస్తున్న ఫైఓవర్ వంతెన నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఫైఓవర్ వంతెన నిర్మాణానికి ఏర్పాటు చేసిన సర్వీస్ రోడ్డు గుంతలమయంగా మారిపోయింది. చినుకు కురిసన తరుణంలో సర్వీస్ రోడ్డు దాటేందుకు వాహన చోదకులు పడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయి. సర్వీస్ రోడ్డు సక్రమంగా లేకపోడంతో వాహన చోదకుల బైపాస్ రోడ్డు గుండగా అదనంగా 3 నుంచి 4 కిలో మీటలర్లు చుట్టూ తిరుగుతూ పట్టణానికి చేరుకోవాల్సిన అవసరం ఏర్పడిందని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని సిపిఎం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం సిపిఎం నాయకులు సర్వస్ రోడ్డును పరిశీలించి వాహన చోదకులు పడుతున్న పాట్లను గమనించి పట్టణంలోని ఆర్‌అండ్‌బి కార్యాలయాన్ని సందర్శించి ఆర్ అండ్ బి డిఈఈ నర్సింలుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటి సభ్యులు ఎస్ మహిపాల్ మాట్లాడుతూ వంతెన నిర్మాణానికి సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి చేయ డంలో అధికారులు విఫలం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఫైఓవర్ వంతెన నిర్మాణాన్ని నిదానంగా నిర్మిస్తున్న అధికారులు కనీసం సర్వీస్ రోడ్డు ఆయిన బాగుండేలా చూసుకోలేకపోతున్నా రని విచారం వ్యక్తం చేశారు. సర్వీస్‌రోడ్డుకు మరమ్మతులు పూర్తిచేసిన వంతెన నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయా లని మహిపాల్ డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకుంటే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని మహిపాల్ హెచ్చరించారు.

ఆర్ అండ్ బి డీఈకి వినతిపత్రం అందచేస్తున్న సిపిఎం నాయకులు

సోమవారంలోగా సర్వీస్ రోడ్డుకు

మరమ్మతులు-ఆర్ అండ్ బి డిఇఇ

సిపిఎం నాయకులు అందచేసిన వినతిపత్రాన్ని అందుకున్న ఆర్‌అండ్‌బి డిఈఈ సోమవారం లోపు సర్వీస్ రోడ్డుకు మరమ్మతులు చేపడతామన్నారు. బడ్జెట్ లేమితో ఫైఓవర్ వంతెన నిర్మాణం పనులు నిదానంగా సాగుతున్నాయని అధికారి పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎంనేతలు సలేముద్దీన్, ముజాహిద్, నరేష్, బాల్‌రాజ్, సూరి, ఫహీం పాల్గొన్నారు.

రేపు దోసపల్లిలో గ్రామ దేవతలకు బోనాల పండగ

మనూర్, జూలై 26, ప్రభాతవార్త: ఈ నెల 28వ తేదీన మండలంలోని దోసపల్లి గ్రామ దేవతలకు బోనాల పండగను నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. ఉదయం 7 గంటలకు గణపతి పూజ, గౌరీ పూజ, స్వస్తి పున్యాహవనచం, నవగ్రహ అష్టదాక్పాలక సహిత మండపారాదన, అమ్మవారి విశేషంగ ఘటాభిషేకం, అలంకరణ లక్ష్మీ గణపతి సహిత, దేవి మూల మంత్ర హవనము, పూర్ణాహుతి, మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు బోనాల కార్యక్రమం, సాయంత్రం 5 గంటలకు అమ్మవారి ఊరేగింపు జరుపుకుంటారన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ శెట్కార్, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శేఖర్‌రెడ్డి హాజరవుతున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవార్లను దర్శించుకుని అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని గ్రామస్థులు వినతి చేశారు.

రైతు బీమాను సద్వినియోగం చేసుకోవాలి

రైతు బీమాకై ధరఖాస్తులు అందచేస్తున్న రైతులు

నాగల్‌గిద్ద, జూలై 26, ప్రభాతవార్త: ప్రభుత్వం కల్పిస్తున్న రైతు బీమాను అర్హులైన ప్రతి రైతు (18-59 సంవత్సరాలు) సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి అంబికసోని సూచించారు. శుక్రవారం కరస్‌గుత్తి గ్రామంలో ఏఈఓ అందుకున్న రైతు బీమా దరఖాస్తులను అంబికా సోని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణమాఫీకి సంబంధించిన రైతులందరూ తమ రుణమాఫీ గ్రీవనేస్ స్థానిక వ్యవసాయ అధికారుల వద్ద ధరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏడిఏ నూతన్ కుమార్, ఏఓ శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశం, ఏఈఓలు స్రవంతి తదితరులు ఉన్నారు.

వెల్దుర్తి ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన ఉమాదేవి

వెల్దుర్తి, జూలై 26 ప్రభాతవార్త: వెల్దుర్తి మండల ఎంపీడీవోగా పనిచేసిన జగదీశ్వరచారి పదవీ విరమణ చేశారు. అప్పటి నుండి ఇంచార్జి ఎంపీడీవోగా ఎంపీవో విఘ్నేష్వర్ బాధ్యతలు నిర్వహించారు.కాగా సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలో ఎంపీడీవోగా పనిచేసిన ఉమాదేవి బదిలీపై వెల్దుర్తికి వచ్చారు. శుక్రవారం ఆమె వెల్దుర్తి మండల నూతన ఎంపీడీవోగా ఉమాదేవి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజాప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు, సీజనల్ వ్యాధులు సోకకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

గంజాయిని సాగు చేస్తే పథకాలు కట్ : ఎస్ఐ

సిర్గాపూర్, జూలై 26, ప్రభాతవార్త: మండలంలో గంజాయి సాగు చేసినా రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. శుక్రవారం ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా, సేవించినా, కొనుగోలు చేసినా ప్రభుత్వం అందిచే సంక్షేమ పథకాలను రద్దు చేయడంతోపాటు సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి ఊసలు లెక్కిస్తామన్నారు. రైతు బంధు, విద్యుత్ సరఫరా, పంట బీమా తదితర ప్రభుత్వం పథకాలను నిలిపివేయడం జరగుతుందన్నారు. గ్రామాల్లో గంజాయి సాగు చేసినా, రవాణా చేసిన సమ